క్లుప్తంగా

'ఆరోగ్య సురక్ష'కు స్పందన



కమ్మూరులో కేస్ సీట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కూడేరు: ప్రజారోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. వైద్య నిపుణులే నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వైద్య సేవలందించడం గమనార్హం. మండలంలో 11 సచివాలయాలుండగా ఈ నెల 3న ప్రారంభమైన ఆరోగ్య సురక్ష 20వ తేదీ ముగిసింది. మొత్తం 3,590 మందికి వైద్య సేవలందించినట్లు వైద్యులు సరిత, లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ శేషారెడ్డి ఆదివారం తెలిపారు. ఇందులో 70 మందిని అనంతపురం ఆస్పత్రికి రెఫర్ చేశామన్నారు. కాగా ఇంటి ముంగిటే వైద్య సేవలందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బూదిగుమ్మలో రథోత్సవం



పద్మావతి వేంకటరమణస్వామి మూలవిరాట్

బెళుగుప్ప: మండలంలోని బూదిగుమ్మలో సోమవారం విజయ దశమి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి వేంకటరమణస్వామి రథోత్సవ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం పల్లకీ సేవ నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహించే శ్రీవారి రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, దేవదాయశాఖ అధికారులు కోరారు.

జగనన్న కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని మామడూరు జగనన్న కలనీలోని ప్రజలకు విద్యుత్, తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు చర్యలు చేపట్టారు. ఆదివారం ట్రాన్స్‌ఫార్మర్ బిగించి నూతనంగా వేయించిన బోరులో మోటారు అమర్చి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్, తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపిన మంత్రి ఉషశ్రీచరణ్‌కు జగనన్న కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అయ్యన్న, లక్ష్మీ ప్రసాద్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్ల ఢీ

కూడేరు: మండలంలోని జల్లిపల్లి–ఉదిరిపికొండ గ్రామాల మధ్య అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై ఆదివారం రెండు కార్లు ఢీకొన్నాయి. కార్లలో ఉన్నవారికి స్వల్ప గాయాలవడంతో పెను ప్రమాదం తప్పింది. కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ నుంచి అనంతపురం వైపు, అనంతపురం నుంచి బళ్లారి వైపు వెళ్లే కార్లు ప్రమాదానికి గురయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఘనంగా కొమరం భీమ్ జయంతి



కొమరం భీమ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రూరల్ సీఐ

ఉరవకొండ: గిరిజనోద్యమ నాయకుడు కొమరం భీమ్ జయంతి ఆదివారం ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉరవకొండ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఆల్ ఇండియా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, చేయూత ఫౌండేషన్ డైరెక్టర్ మధు, చాబాల సర్పంచ్ జగదీష్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరుల ఆధ్వర్యంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ వెంకటస్వామి తదితరులు కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్డు, పండ్లు అందించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక మండల అధ్యక్షులు రామాంజనేయులు, గణేష్, సురేంద్ర, గంగాధర్, నవీన్, యశ్వంత్, కార్తీక్, వీరేంద్ర పాల్గొన్నారు.

దసరా సందడి



ఉరవకొండ: ప్రజలతో కిటకిటలాడుతున్న క్లాక్‌టవర్ ప్రాంతం



రాయదుర్గం: ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న విప్ కాపు దంపతులు

- కొనుగోళ్లతో కిక్కిరిసిన మార్కెట్లు

రాయదుర్గం టౌన్: రాయదుర్గంలో సోమవారం దసరా పండుగ సామాగ్రి కొనుగోళ్లతో ప్రధాన వీధుల్లో సందడి నెలకొంది. దుస్తులు, పూజా, కిరాణ, ఇతరాత్ర కొనుగోలుకు గ్రామీణులు తరలిరావడంతో వ్యాపార సముదాయమైన పాత బస్టాండ్, వినాయక సర్కిల్, కూరగాయల మార్కెట్ ఏరియా, బళ్లారి రోడ్డు జనంతో కిటకిటలాడాయి. పాతబస్టాండ్ నుంచి వినాయక సర్కిల్ వరకు రోడ్డు డివైడర్‌పై భారీ ఎత్తున పూల విక్రయాలు జరిగాయి.

ఘనంగా ఊరేగింపు

రాయదుర్గం: దేవీ శరన్నవరాత్రులు ముగియడంతో దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని శాంతినగర్‌లో ప్రసిద్ధి చెందిన పెద్ద బన్ని మహంకాళి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆదివారం వేదమంత్రోచ్చారణల మధ్య పాలబావి వరకూ ఊరేగింపు చేపట్టారు. అక్కడ నిర్వహించే గంగపూజ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అంతకుముందు విప్ దంపతులు కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్ దివాకర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు స్టోర్ క్రిష్ణమూర్తితో కలసి గంగపూజకు వెళ్లే భక్తులతో విప్ దంపతులు ఊరేగింపులో పాల్గొన్నారు.

వాహన పూజ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

ఉరవకొండ: ఆయుధపూజ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అనంతపురంలోని నివాసంలో యువనేత వై.ప్రణయ్‌రెడ్డితో కలసి వాహనాలకు పూజలు నిర్వహించారు. అనంతరం ఇంట్లో అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు.

కిటకిటలాడిన క్లాక్‌టవర్ ప్రాంతం

ఉరవకొండ: దసరా పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ఆదివారం ఉరవకొండకు ప్రజలు పండుగ సామగ్రితో పాటు నూతన వస్త్రాలు కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. క్లాక్‌టవర్ ప్రాంతంలోనే ప్రజలకు కావాల్సిన పండుగ సామగ్రితో పాటు కిరాణా, కూరగాయల మార్కెట్, దుస్తుల దుకాణాలు ఉండటంతో.. ఆ ప్రాంతం మొత్తం ఉదయం నుంచే కిటకిటలాడింది.

కళ్యాణదుర్గం: దసరా పండుగ సందర్భంగా పట్టణంలో బంతిపూల వ్యాపారం జోరందుకుంది. అలాగే , కిరాణా, వస్త్ర దుకాణాలు ప్రజలతో కిటకిటలాడాయి.



ఉరవకొండ: వాహనానికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గం: ప్రధాన రహదారిలో పండుగ సామగ్రి కొనుగోలు చేస్తున్న దృశ్యం



కళ్యాణదుర్గం: బంతిపూలు కొనుగోలు చేస్తున్న మహిళ

బొమ్మనహాళ్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండంలోని ఉద్దేహాళ్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా జమ్మిచెట్టు వద్ద ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు.

విజయదశమి శుభాకాంక్షలు



విప్ కాపు రామచంద్రారెడ్డి



మాజీ ఎమ్మెల్యే విశ్వ



ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

రాయదుర్గం/ఉరవకొండ: రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు విప్ కాపు రామచంద్రారెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామన్నారు. చెడు ఎంత శక్తి వంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ, సంతోషాలు కలిగి ఉండాలని వారు ఆకాంక్షించారు.

వన్నూరక్కకు ఘన నివాళి

శెట్టూరు: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సోమనాథరెడ్డి రెండో భార్య ఏఎస్‌ఎం వన్నూరక్కకు ఆదివారం సంతాప సభ ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ మంజునాథ, అమరాపురం జెడ్పీటీసీ మూర్తి , మడకశిర మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి, శెట్టూరు వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మద్దలకుంట ఎంపీటీసీ హనుమంతరాయప్ప, మాజీ ఎంపీపీ రామభీమప్ప, నాయకులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఏపీ ప్రజల భవిష్యత్తుకు జగన్ కావాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాయదుర్గం రూరల్: పేద , బడుగు, బలహీన వర్గాల భవిష్యత్తు కోసం జగన్ కావాలంటే వచ్చే ఎన్నికల్లో సమష్టి కృషితో విజయఢంకా మోగించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని 74 ఉడేగోళం మద్దానేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం మండల, పట్టణ కన్వీనర్లు మల్లికార్జున, అరవా శివప్ప అధ్యక్షతన జరిగిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి' అనే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నడూలేని విధంగా 99 శాతం హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దే అన్నారు. కులమతాలు, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా, అవినీతి అక్రమాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పేద ప్రజల ఆర్థికాభ్యున్నతికి దోహదపడిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌పీ ప్రభుత్వం అన్నారు. గత టీడీపీ పాలకులు, జన్మభూమి కమిటీలు ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి ప్రజలను దోచుకున్నారన్నారు. చంద్రబాబు అవినీతి అక్రమాలపై 'ఆపు బాబు నాటకం..జగనన్నే మా నమ్మకం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో 87 శాతం ప్రజలకు ఏదో ఒక రీతిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ప్రజలకు మంచి చేశాం కాబట్టి మనం ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి , గత ప్రభుత్వం , ప్రస్తుత ప్రభుత్వం పాలనకు తేడా గమనించాలని ప్రజలకు విన్నవిద్దామన్నారు. ఇప్పటికే సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా సంక్షేమం అందించడంతో పాటు గడప గడపకూ మన ప్రభుత్వం , జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించామన్నారు. ప్రజారోగ్యంపై దృష్టి పెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు అందించామన్నారు. ఇందులో బాగంగానే ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామన్నారు. ఆ కార్యక్రమం యొక్క విధి విధానాలు, పార్టీ నాయకులు అనుసరించాల్సిన పద్ధతులపై ఆయన అవగాహన కల్పించారు. ఎంత మంచి చేసినా ద్వేషించే వారు ఉండడం సహజమే అన్నారు. నాపై కూడా అలా ఒకరిద్దరు అక్కసువెళ్లగక్కే వారున్నారని సుతిమెత్తగా హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల, టౌన్ కన్వీనర్లు హొన్నె మల్లికార్జున, అరవా శివప్ప , మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇ. శ్రీనివాసులు, 74 ఉడేగోళం బసవరాజు, పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, నాయకులు పొరాళు శివ, ముస్తాక్ , శివారెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

భక్తుల కోరిక నెరవేరిన వేళ



గతంలో మట్టిరోడ్డు



పూర్తయిన సీసీ రోడ్డు

- రూ.21 లక్షల వ్యయంతో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ వాసులు

రాయదుర్గం: పట్టణంలోని శాంతినగర్‌లో వెలసిన పెద్ద బన్నీ మహంకాళమ్మదేవీ ఆలయ దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. దేవీ శరన్నవరాత్రుల్లో అయితే వేకువజాము నుంచే వేలాది మంది మహిళలు అమ్మ దర్శనానికి క్యూకడతారు. ఇంతటి మహిమకలిగిన దేవాలయానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉండేది. దర్శనం కోసం వెళ్లే భక్తులు చీకట్లో ఎన్నో ఇబ్బందులు పడాల్సివచ్చేది. చిన్న జడివాన కురిసినా కాళ్లన్నీ బురదమయంగా మారేవి. టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్న కాలవ శ్రీనివాసుల దృష్టికి ఈ ప్రధాన సమస్యను పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అదిగో.. ఇదిగో అంటూ దాటవేశారని మండిపడ్డారు.

విప్ దృష్టికి సమస్య..

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి విప్ కాపు రామచంద్రారెడ్డి ఇటీవల 31 వార్డులో పర్యటించారు. స్థానిక కౌన్సిలర్‌తో పాటు పార్టీ ముఖ్య నాయకులంతా రోడ్డు సమస్యను ఆయనకు విన్నవించారు. గతంలోనూ కాలవ శ్రీనివాసులు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విప్ కాపు సీరియస్‌గా స్పందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులతో సత్వరం చర్చించి సీఎం డీఎఫ్, జీజీఎంపీ ద్వారా రూ.21 లక్షల నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఉత్సవాలు ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆలయం చుట్టూ నాణ్యతగా సీసీరోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. దీంతో పట్టణ వాసులు, మహిళలు సీఎం జగన్‌తో పాటు విప్ కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిషాసుర మర్దనీ.. పాహిమాం



రాయదుర్గం: మహిషాసుర మర్దినిగా పెద్ద బన్నీ మహంకాళి దేవి



ఆర్టీసీ కార్యాలయంలో ఆయుధ పూజ నిర్వహిస్తున్న దృశ్యం



ఉరవకొండ: దుర్గాదేవిగా జగదీశ్వరీ అమ్మవారు



జగదీశ్వరీ ఆలయంలో చండీహోమంలో పాల్గొన్న భక్తులు



బెళుగుప్ప మండలం తగ్గుపర్తిలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



బూదిగుమ్మలో దుర్గాదేవి అలంకరణలో పద్మావతి అమ్మవారు



కళ్యాణదుర్గం: నర్తకాళీదేవిగా అమ్మవారు



వజ్రకరూరు: దుర్గాదేవిగా మారెమ్మ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వెలసిన అమ్మవారి ఆలయాల్లో నవరాత్రులతో ఉత్సవ కళ సంతరించుకుంది. ఆదివారం దుర్గాష్టమి, ఆయుధాల పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోటలో వెలసిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా శాంతినగర్‌లోని పెద్ద బన్నీమహంకాళిదేవి మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే ఏపీఎస్‌ఆర్టీసీ డిపో ఆవరణలో ఆదివారం ఆయుధపూజను ఘనంగా నిర్వహించారు. డీఎం సురేష్‌కుమార్, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లులో ఆదివారం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి ఆలయం నుంచి అమ్మవారి ఉత్సవమూర్తిని భక్తులు కణేకల్లు మెయిన్‌రోడ్డులో ఊరేగించారు. శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత గజలక్ష్మీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

కళ్యాణదుర్గం: దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నర్తకాళీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యం సంఘం ఆధ్వర్యంలో ఉదయం 6.30 గంటలకు పల్లకీసేవ, 7 నుంచి 10.30 గంటల వరకూ చండీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శాశ్వత దాతలచే ప్రసాదం పంపిణీ చేశారు.

దుర్గాదేవిగా జగదీశ్వరి, చౌడేశ్వరి

ఉరవకొండ: పట్టణంలోని జగదీశ్వరీ అమ్మవారి ఆలయంలో ఆదివారం దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి విశేషమైన పంచామృతాభిషేకాలు, సుప్రభాత సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ధర్మకర్త గాజుల శ్యామలమ్మ అధ్వర్యంలో వేదపండితులు నవదుర్గా మహ చండీ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.అలాగే ఉరగాద్రి చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ ధర్మకర్త కొత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తిలో ఉన్న తగ్గుపర్తమ్మ దేవాలయంలో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. బెళుగుప్పలో పెద్దమ్మ, వాసవీమాతు, బూదిగుమ్మ పద్మావతి వేంకటరమణస్వామి ఆలయాల్లో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని మారెమ్మ దేవాలయంలో అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే లలితాత్రిపుర సుందరీదేవి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా అలరించారు.

వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం

- అయ్యగార్లపల్లిపై కలెక్టర్ దృష్టి సారించాలి
- జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ్, గ్రామస్తులు



గ్రామస్తులతో కలసి మాట్లాడుతున్న జెడ్పీటీసీ మంజునాథ్

శెట్టూరు: మండలంలోని అయ్యగార్లపల్లిలో వందల ఎకరాల భూమి అన్యాక్రాంతమవుతోందని జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ్, సర్పంచు కె. భారతి, గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో ఆదివారం గ్రామస్తులతో కలసి వారు విలేకరులతో మాట్లాడారు. వందల ఏళ్ల నుంచి సాగులో ఉన్న గ్రామస్తుల భూములను అదే గ్రామానికి చెందిన సుధాకర్‌శెట్టి తన కుటుంబ సభ్యుల పేరిట అక్రమంగా పట్టాలు పొందారని వారు ఆరోపించారు. సుమారు 200 ఎకరాలకు పైగా అక్రమంగా పట్టాలు తయారు చేయించుకుని పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. గ్రామంలో స్థిర నివాసం ఉన్న పక్కా ఇళ్లు, చర్చిలు, పచ్చిక బయళ్లు, కుంటలు, గడ్డి వాములు, రోడ్లను సైతం ఆయన తన కుటుంబ సభ్యుల పేరిట అక్రమంగా పట్టాలు చేయించుకున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై తిరగబడి కోర్టు నోటీసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. శోత్రియం భూముల పేరిట అక్రమంగా ఆక్రమించుకుంటూ పేదలకు తెలియకుండా దొంగ పట్టాలను తయారు చేయించుకున్నారన్నారు. ఇందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి రెవెన్యూ అధికారులు సైతం డబ్బుకు లాలూచీ పడి అప్పనంగా భూములను సుధాకర్ శెట్టికి కట్టబెట్టారని మండిపడ్డారు. సమస్యను ఇటీవల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి పేదలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు మంజప్ప, పూజారి పాలయ్య, శేఖర్, శివన్న, మూలింటి పాలయ్య, నాగేంద్ర, నింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం



మహంకాళి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఓబుళాచారీ రోడ్డులో ఉన్న బన్నీ మహంకాళి ఆలయం వద్ద ఆలయ భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 4,000 మందికి అన్నదానం చేశారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్త మండలి సభ్యులు జకాతి కిష్ట, పూజారి శివప్రసాద్, బాబు, యత్రాసి సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.